# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • • • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక: 5
29-1-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి


# కాంగ్రెస్‌కు సువర్ణావకాశం చేజారింది!

(హైదరాబాదు వృత్తాంతం)

శ్రీకాళహస్తి, వాయల్పాడు ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయాలలో విచిత్రమైన పరిస్థితిని సృష్టించాయి. రెండు స్థానాలను ఏ ఒక్కపార్టీ గెలుచుకోలేకపోయినా, చెరి ఒక స్థానాన్ని గెలుచుకున్నా, కాంగ్రెసు ఏదో ఓడిపోయినట్టు, తెలుగుదేశం గెలిచినట్టు రాష్ట్ర రాజకీయాలలో ఒక విచిత్రమైన వాతావరణం నెలకొన్నది. వాయల్పాడు స్థానాన్ని కోల్పోవడం కాంగ్రెసుకు నష్టమే - [illegible]దనడానికి ఏమీ లేదు కాని శ్రీకాళహస్తి ఓడిపోవడం తెలుగుదేశానికి కూడా అంతే నష్టమన్న అభిప్రాయం ఎందుకనో మరుగున పడిపోయింది.

శ్రీ రామారావుకు ప్రజలలో పలుకుబడి క్షీణించిందని, రెండు స్థానాలను తామే గెలుచుకుంటామని, అందువల్ల రామారావు ప్రభుత్వానికి ఏదో జరిగిపోతుందని కాంగ్రెసు నాయకులు ఒక ఉత్కంఠభరితమైన కల్పిత దృశ్యాన్ని చూపించినట్టు ఈ ఎన్నికలకు ముందు ప్రవర్తిస్తూవచ్చారు. దీనికి భిన్నంగా తెలుగుదేశం పార్టీ కష్టాల ఊబిలో నుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్నట్టు ఈ ఎన్నికలలో పోరాడింది. రెండు స్థానాలను గెలుచుకుంటే ప్రజలలో రామారావు సమ్మోహనశక్తి చెక్కుచెదరలేదని చెప్పుకోవడానికి వీలు చిక్కుతుందని తెలుగుదేశం నాయకులు భావించారు. రెండుస్థానాలు కాకపోయినా, ఒక్కస్థానం గెలిచినా తెలుగుదేశం తరుపు నిలబడే దీనస్థితికి రాష్ట్రంలో పరిస్థితులు చేరుకున్నాయి.

నిజానికి తెలుగుదేశంపార్టీ శ్రీకాళహస్తిని నిలబెట్టుకుంటే ఇంత మేలు జరిగేది కాదేమో! ఎందుకంటే గత రెండు ఎన్నికలలో ఈ స్థానాన్ని తెలుగుదేశం గెలుచుకుంటూ వస్తున్నది. దీనికిమారుగా వాయల్పాడు గెలుచుకోవడం ఆ పార్టీకి లేని ప్రతిష్ఠను తెచ్చిపెట్టింది. స్వర్గీయ శ్రీ నల్లారి అమరనాథరెడ్డి ఈ నియోజకవర్గంలో 1985 ఎన్నికలలో 11 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలవడం, ఆయనమృతి కారణంగా ఏర్పడిన సానుభూతితో ఆయన భార్య శ్రీమతి సరోజమ్మ తేలికగా విజయం సాధించగలరని భావించడంతో, ఈ ఉప ఎన్నికల ఓటమి కాంగ్రెసును కుంగదీసింది. రెండుసార్లు వరుసగా గెలిచిన శ్రీకాళహస్తి స్థానాన్ని నాలుగువేలకుపైగా ఓట్లతేడాతో ఓడిపోయిన తెలుగుదేశానికి అంతగా అవమానం అనిపించలేదు.

ఎన్నికల ఫలితాలు తెలిసిన తర్వాత జయాపజయాలకు ఎవరికి చిన్న కారణాలు వారు, ఎవరికి అనుకూలమైన అంశాలను వారు చెబుతుంటారు. వాటిని అన్నిటిని అలావుంచినా, గెలుపు ఓటములు ఎలావున్నా, ఈ రెండు ఉప ఎన్నికలలో ప్రధానంగా గమనించవలసిన అంశం ఒకటి వుంది. అది తెలుగుదేశం ఎన్నికల ప్రచారసరళిలో వచ్చిన మార్పు. శ్రీ రామారావు సమ్మోహనశక్తి ఒక్కదానిపైనే గతంలో ఎన్నికలలో తెలుగుదేశం ఆధారపడేది. పార్టీనుంచి ఆర్థికంగా పెద్దగా సహాయం అందేది కాదు. స్థానికంగా ఎవరితిప్పలు వారు పడవలసిందే!

కాని చిత్తూరు జిల్లాలో జరిగిన రెండు ఉప ఎన్నికలు దీనికి భిన్నం. శ్రీ రామారావు సమ్మోహన శక్తికి ఇతర అన్ని హంగులనుకూడా తెలుగుదేశం జోడించింది. శ్రీ రామారావు మూడురోజుల పాటు ఎన్నికల ప్రచారం జరిపారు. ఇందులో ఎక్కువ సమయం శ్రీకాళహస్తిలో గడపడం గమనార్హం. డబ్బు, సారాగురించి ఆరోపణలు తెలిపే తెలుగుదేశం పార్టీ ఈ సారి ప్రత్యర్థులనుంచి ఈ విషయంలో విమర్శలను ఎదుర్కొనవలసివచ్చింది. ఎన్నికల ప్రచారం ఎత్తుగడలలో ఈ సారి అన్ని విధాలుగా కాంగ్రెస్‌తో తెలుగుదేశం పోటీపడింది. మాజీ కాంగ్రెసు నాయకుడైన శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు తన వ్యక్తిగత పలుకుబడిని, పార్టీ ప్రతిష్ఠను పణంగా పెట్టి ఈ ఎన్నికలకు సర్వస్వం ఒడ్డి పోరాడారు. చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం ఎన్నికల ఎత్తుగడలు కొత్త పరవడిని దిద్దుకున్నాయి.

శ్రీ చంద్రబాబునాయుడు [illegible] ఈ కర్తలు తెలిసితమా? ఇతర చోట్ల కూడా ఇదే పద్ధతిని అనుముందు అనుసరి[illegible]

—కొరవ 7వ పేజీలో

## వాయల్పాడు నిలుపుకొనివుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ కత్తికి ఎదురుండేదికాదు!






తిరుపతి, జనవరి 22 [illegible]: శ్రీకాళహస్తి, వాయల్పాడు ఉప ఎన్నికల ఫలితాలు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఈ ఫలితాలు పరిశీలకుల అంచనాలను తారుమారుచేశాయి. ఊహలకు భిన్నంగా ఓటర్లు తీర్పు చెప్పారు.

శ్రీకాళహస్తిలో తెలుగుదేశం, వాయల్పాడులో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని పరిశీలకులందరూ ఊహించారు. శ్రీకాళహస్తిలో తమకే అత్యధిక మెజారిటీ లభిస్తుందని



## ఈ కీలుబొమ్మ ప్రభుత్వం ఎన్నాళ్లు నిలుస్తుంది?

పవిత్రమైన శాసనసభామందిరం రక్తపంకిలమైతే అయిందిగాక; శాసన కర్తలనే శాసన రక్షకులనే పోలీసు లాఠీలతో దావ గారిచే కొట్టారుగాక - తమిళనాడులో జానకీ రామచంద్రన్ తరపి చూరుపట్టుకొని వ్రేలాడగల్గింది వీరప్పన్ చేతిలోని కీలుబొమ్మ ప్రభుత్వం దాన్ని తప్పించుకొని తన్ను లొట్టబెట్టుకునైనా నిలబడగల్గింది.

గద్దెనుంచి క్రిందకు జారిపోవాలనే జంఝలో వీరప్పన్ స్పీకర్ పాండ్యన్లు శాసనసభా వ్యవస్థనే జుగుప్సాకరమైన

—కొరవ 7వ పేజీలో


## ADMISSION NOTICE

Applications are invited for the following Computer Courses.

Commencing from 8-2-88

| | | |
|---|---|---|
| 1) | Advanced BASIC Programming | 12 Weeks |
| 2) | Structured COBOL Programming | 12 ,, |
| 3) | DBASE III | 8 ,, |
| 4) | Word processing | 4 ,, |
| 5) | Spread sheet | 5 ,, |
| 6) | Diploma in computer Programming | 6 Months |
| 7) | PG Diploma in systems Management | 10 ,, |
| 8) | PG Diploma in Software Engineering | 10 ,, |

**COMP-U-TEACH**
( Opp. Mafatlal Show Room )
14/452, Trunk Road, NELLORE-524 001



## 2 & 3 BED ROOM APARTMENTS

Under construction.
Are available for sale at reasonable rates
With all modern facilities
Like lift, attached toilets,
Parking space etc.,
on G. N. T. Road
Opp. Kasturidevi Vidyalayam,
Tekkemitta, Nellore.

ONLY 3 APARTMENTS ARE
AVAILABLE OUT OF 14

contact at the premises for further detail :
**K. VIJAYAKUMAR REDDY**
Managing Partner
**Sri Raghava Constructions**
Phone : 5530, 8392

## సువర్ణావకాశం (మొదటి పేజీ తరువాయి)

...స్తారా? అనే తర్జనభర్జన జరుగుతోంది. శ్రీ రామారావు బహిరంగంగా నిరసిస్తున్న కర్తవ్యంతో జవ్వని పాల్పడినట్లు ద్విస్వం దేహంగా భావించవచ్చు.

ఈ వాయల్పాడు ఓటమిపై కాంగ్రెస్ ఎన్నో కష్టాలు పడుతున్నది. శ్రీ కాళహస్తిలో తమ ఓటమికి ప్రధాన కారణం అభ్యర్థి ఎంపికలో లోపం అన్న కారణంతో తెలుగుదేశం సరిపెట్టుకుంది. శ్రీ కాళహస్తిలో ఓటమికి తెలుగుదేశం వమకున్న అవస్థ ఉంది. వాయల్పాడులో ఓటమికి కాంగ్రెసు ఎక్కువగా తలకిందులు అవుతున్నది.

పి. సి. సి. నిర్వహణ లోపం ఈ ఓటమికి కారణమని డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. అయితే విద్రోహం ఫలితమే కాంగ్రెస్ ఓటమిగా భావిస్తున్న శ్రీ వెంగళ్రావు శ్రీమతి సరోజనమ్మ మరదులు తిమ్మారెడ్డి, హరనాథరెడ్డి, ద్వారకనాథరెడ్డిలను సస్పెండ్ చేయాలని సంకల్పించారు. అమరనాథరెడ్డికి రాజకీయ గురువు అయిన కేంద్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నియోజకవర్గంలో పరిస్థితిని గమనిస్తున్నారు. మొత్తంమీద కాంగ్రెసు ఒక మహత్తర అవకాశాన్ని కోల్పోయింది. రెండు స్థానాలను కాంగ్రెసు గెలుచుకునివుంటే రాష్ట్ర రాజకీయాలు ఈపాటికి మరో విధంగా వుండేవి. ★

## జనవాణి

(3 వ పేజీ తరువాయి)

ఓటు వేసినట్లా? వేయనట్లా? దినపత్రికలు ఓటు వేసినట్లే వ్రాశాయి! నేను వేయలేదంటున్నారు రమేష్‌రెడ్డి. ఇందులో ఏది నిజం? ఎవర్ని నమ్మాలి? నిజమేదో మనకు ఎవరు తెల్పిచెప్తారు?

నెల్లూరు — బి. వి. రమణయ్య

## జానకీ రామచంద్రన్

(మొదటిపేజీ తరువాయి)

స్థితిలో పడవేశారు ఈ ఒక్కరోజు గడిస్తే తమకిక ఢోకావుండదనే వ్యర్థ భ్రమలో పడి వారు ప్రజాస్వామ్య సాంప్రదాయాలను మంటగలిపారు. తమిళనాడు శాసనసభను ప్రపంచం ఎదుట నవ్వులపాలు చేశారు.

భుజబల ప్రదర్శనతో శాసనసభలో నెగ్గినా, ప్రజాబలం ముందు ఈ ఒక్క టిహార విద్యలు నిర్వీర్యం కాక తప్పదనే సత్యాన్ని వారు విస్మరించినట్లుంది. అందువల్లే ఈ కీలుబొమ్మ ప్రభుత్వం తమరోజులు లెక్కపెట్టుకోవలసిందే తప్ప ఇదవి పై ఎగబాకగలరని ప్రయోజనం వుండదు ★

6 వ పేజీ తరువాయి

## వకీళ్ల సమ్మె

ఢిల్లీ న్యాయవాదం ఒకరిని అరెస్టు చేసి, చేతికి బేడీలువేసి అవమానించిన పోలీస్ చర్యను నిరసిస్తూ నెల్లూరు న్యాయవాదులందరూ 27 తేది ఒక్కరోజు సమ్మెచేశారు.

మునవారూ వరవాలేదు, అందరితో అడుగు కలిపారు!

## హింది సభలు

జిల్లా హిందీ ప్రచారక తృతీయ సమ్మేళనం 31 తేది ఉదయం 9 గంటలకు వి. ఆర్ కాలేజిలో ప్రారంభమవుతుంది. వివిధ విషయాలలో గోష్ఠులు జరుగుతాయి. సభాధ్యక్షత ప్రధానం... హింది ప్రచారకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నెల్లూరు హిందీ సమితి అధ్యక్షురాలు శ్రీమతి కె. కమల పిలుస్తున్నారు.

## నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 19.00 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 7.25 అ. |
| నెల్లూరు చెరువు | 16.40 అ. |

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు (9672) | | |
| .. | పాతవి | 2000-00 |
| .. | కొత్తవి | 1525-00 |
| మసూరి | | 1800-00 |
| స్వర్ణమసూరి | | 1650-00 |
| ఐ. ఆర్. 20 (కొత్తవి) | | 1625.00 |
| .. | (పాతవి) | 1800.00 |

## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 50-00 |
| ఆరు నెలలకు | .. 26.00 |

విడిప్రతి ఒక్కరూపాయి


**VIDEO**

COVERAGE

We undertake Video coverage for weddings birthdays and all other occasions with latest equipment.

Please contact :
Pnone : 7405
SUNMAX VIDEO
LIBRARY
Pinakini Super Market
Trunk Road-Nellore



## కావలెను

ఇంగ్లీసు, తెలుగు టైపింగు వ్రాయుటలో అనుభవము గల అభ్యర్థులు తేది 5.2.88 లోగా ఈ క్రింది అడ్రసుకు వెంటనే దరఖాస్తు పంపగోరుచున్నాము. అర్హతగల స్థానికులై యుండినచో కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడగలదు.

టి. మధుసూదనరావు అండ్ కంపెనీ

అత్తిలోట అగ్రహారం-నెల్లూరు.



## ఇల్లు అమ్మకము

నెల్లూరు టౌన్, బాలాజీ నగర్, భూగర్భ జలశాఖ ఆఫీసు వీధిలోని డోర్ నం. 22/101 గల ఇల్లు అమ్మబడును. 27.5 అంకణముల స్థలం 10 అంకణాల క్రిందిభాగము, 10 అంకణాలు పై పోర్షన్ కట్టుబడితో అన్ని వసతులు కలిగియున్నది. వివరములకు :


వై. వి. సుబ్రహ్మణ్యం
C/o. వి. నాగేశ్వరరావు
22/106. బాలాజీనగర్, భూగర్భజలశాఖ ఆఫీసు వీధి-నెల్లూరు.



# నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘ కాలం మన్నుతుంది.



నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపానులోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

# టౌన్ హాల్

(5 వ పేజీ తరువాయి)

కన్న ఆ మహిమాన్వితం అనేదిలేదు. ఈ మధ్య జరిగిన మార్పులు - టవున్ హాలు ముందున్న పార్కింగ్, పార్క్ నేల నల్లం గా వడం; వేదికనే వేడుక కల్గిస్తుం దని "వివేకవర్ధని" వ్రాసిన కర్తవ్య స్థానంలో, కళాకారులైన తేట రచిత మైన కళ్లను రోజు చేసుకోవడం; పేము కర్రల అడుగు కిటుకు బల్లల అమ రడం; దైవభక్తిని పెంచడానికి, ఒక కటుంబం పోయిగా ఆశ్రయానికి ఒక వినాయకుని గుడి వెలియడం; హాలు పరిసరాలు ముక్కోటి యోగ తరంగాలతోనూ గ్రాభ్యా లిగిరా రా; పోర్టికోగోడకున్నంటిన పాత L. P. Hall అనే పేరు తీసివేసి, ట్రంకురోడ్డు ప్రయాణీకులకు ప్రము ఖంగా కనబడేటట్లు రేబాల లక్ష్మీనరసా రెడ్డి హాల్ అనే పేరుగల పెద్ద బోర్డు ఆయుక్తంగా రావడం .... ఇవండీ ఆ మార్పులు. ఒక వ్యాఖ్యాత అన్నట్లు ఇటీ వల టవున్‌హాలు "బొట్టు, గాజు పూన కిన స్త్రీ వలె వుట్టింది"!

టవున్‌హాలు రావలిమోదనం పొంది నట్టుంది. మేనేజిమెంటు మారింది. దానితో హాలు అంకరంగాలు, ఆదనపు సౌక ర్యాలు, మునె నృడూరని హంగులూ పొందుకున్నది. హాలు ముందు చక్కని లాన్ కను_లకుంటుగ చేస్తున్నది; హాలు బజారు విద్యుద్దీపాలతో నేత్రపర్వం చేస్తున్నాయి; పోర్టికోకు ముందు ప్రవేశ మంతా రాత్రిపైకం పగలుగా వుండేట్లు ఒక పెద్ద సోడియం వేపర్‌లాంప్ కాంతులు దేదీప్యం గావిస్తున్నది; హాలు రెండో గేటునిమ్మలు ప్రత్యేక దీపాలతో చూపరు లను ఆకర్షిస్తున్నవి; రేబాల లక్ష్మీనరసా రెడ్డి కళాసమందిరం రెండవ అంతస్తును సంతరించుకొన్నది; దానికి నేరుగా దక్షి ణంగా నైరుతిమూల అంతటే రెండం తస్తుల భవనం ఆర్. ఎల్. రెడ్డిగారి పేరుతో నిర్మాణంలో వుంది; దానికి మొటారు అమర్చి ఓవర్‌హెడ్ టాంక్ నిర్మాణం జరిగింది; లెట్రిన్లు, వాటికి కొళాయిలు ఏర్పాటయ్యాయి; మునిసి పల్ కొళాయి ప్రయత్నం జరుగుతున్నది; వంటింటి పునరుద్ధరణ సాగుతున్నది.... ఈ విధంగా టవున్‌హాలు అన్నివిధాలుగా అభివృద్ధివైపు పురోగమిస్తూ, అందరి దాలు శిరసావహిస్తుంటూ నెల్లూరీయులకు ఆనందం కల్గిస్తున్నది. ప్రస్తుతం ఆర్. ఎల్. రెడ్డి పేరుతో నిర్మాణంలో వున్న భూరి భవనంపూర్తి అయితే పెళ్ళి ళ్ళకు టవున్‌హాలు, విందులకు ఈభవనం వుపయోగపడుతాయి. మధ్యతరగతి పెళ్ళిళ్ళకైతే కొత్తభవనం ఒకఅంతస్తులో పెళ్ళి, ఇంకో అంతస్తులో విందు జరుపు కోవచ్చు

ఏమైతేనేమి తరి పూర్వ రూపాన్ని పొందింది. ఈ సందర్భంలో శ్రీమతి రేబాలసుజాతమ్మగారి ఔదార్యాన్ని, ఆమె చెల్లెలు కురరత్నమ్మగారి నిర్మాణదక్ష తను నిస్వార్థసేవను కొనియాడకుండా వుండలేము. 1983 నుండి టవున్‌హాలు ట్రస్టు ఆధిపత్యం కుళత్రరత్నమ్మదనే విషయం పాఠకులకు తెలుపవలసుకుం టాము. టవున్‌హాలును ఇంతగా అభి వృద్ధి చేస్తున్న ఆ అక్కచెల్లెళ్ళను అభి నందిస్తూ పట్టణ మహా జనం మురిసి వుపకరిచిందిని చేయదలచినట్లు కోరు తున్నాము. —కా ప్ర. వి.

## రిపబ్లిక్ దినోత్సవం

(5 వ పేజీ తరువాయి)

### జలదంకి గాంధి, అల్లూరు!

జలదంకి జిల్లా పరిషత్ హైస్కూలు విద్యా ర్థులు గాంధి, అల్లూరి సీతారామరాజు వేషధారణలతో రిపబ్లిక్‌దేను దేశభక్తి స్మరణోత్సవంగా జరుపుకున్నారు. హెడ్మాస్టరు శ్రీ సత్యనారాయణ, శ్రీ జాఫర్ మస్తాన్, శ్రీ పి. ఎం. కె. శర్మ మాట్లాడారు.

## జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

పంచకుండా, నెల్లూరులోని కొందరు రెవిన్యూ ఉద్యోగులు, మాజీ మునసబు బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నా రని శ్రీ పి. సుబ్బారెడ్డి ఫిర్యాదు చేస్తు న్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకపోండి, న్యాయం జరుగుతుంది.

### బిజ్జంపల్లి చౌకడిపో

ఉదయగిరి మండలం బిజ్జంపల్లి గ్రామంలో చౌకడిపో డీలరు నిత్యావసర వస్తువులను ఎక్కువ రేట్లకు అమ్ము తున్నాడని ఒక రైతు ఫిర్యాదు చేసు న్నారు. మానె సక్రమంగా పంచడమే లేదట. ఎం.ఆర్.ఒకు చెప్పినా. పరిస్థితి మారలేదని ఆయన ఆరోపణ. ఆర్డీఓ గారూ-నిజానిజాలు విచారించండి!

### వెంకటగిరి యువజనులు

వెంకటగిరి యంగ్‌మెన్స్ అసోసి యేషన్‌కు కొత్త కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షులు శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు; ఉపాధ్యక్షులు- శ్రీ పి. సుబ్రహ్మణ్యం; కార్యదర్శి- శ్రీ సి. సి. సుధీర్; సహాయ కార్యదర్శి- శ్రీ ఎస్ రాము; కోశాధికారి శ్రీ సి. హెచ్. వంశగోపాల్

### ముదనష్టంగా తయారైన రామడుపాళెం రోడ్డు

ఇందుకూరుపేట మండలం రామడు పాళెం రోడ్డు ముదనష్టంగా తయారైన తీరు జరిస్తూ శ్రీ కె. రామసుబ్బారెడ్డి రెండు [illegible] కాగితాలనిండా వ్రాసి పంపారు. ఆ మధ్య ఒక కిలోమీటరు రోడ్డు వేస్తే, తుఫానుకు తారు కొట్టుకొని పోయి గులకమాత్రం మిగిలిందట. రోడ్డు పొడుగునా ఆక్రమణలేవట. కరకుమ్మ ఆడవి పెరిగి జన్ను ప్రయాణీకులను ముళ్ళతో రక్కుతున్నాయట

ఆర్. అండ్ బి అధికారులూ- రోడ్డు గతి స్వయంగా చూచిరండి!

### కావలి బ్యాడ్మింటన్

కావలి యువజన క్రీడామండలి ఫిబ్ర వరి 5 నుంచి 7 తేది వరకు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించ నున్నది ఎంట్రీలు శ్రీ పి. ఆర్. ఫణీంద్ర, జనతాపేట, కావలి అన్న చిరునామాకు పంపవచ్చు.

### కొత్తపేటకు చెరువు

దుత్తలూరు మండలం కొత్తపేటలో ఒక కొత్త చెరువు నిర్మించడానికి 9 లక్షలు మంజూరైనాయట- మండలాధీశు రాలు శ్రీమతి కె. అనసూయ చెప్పారు. 160 ఎకరాల భూమి సాగయ్యే ఈ చెరువుకు రోడ్డు బాగుకుండి నీళ్లు మళ్లి స్తారట.

### చెన్నూరు యువకుల ఆదర్శం

దగదర్తి మండలం చెన్నూరులో యువ కులు, అల్లూరు సీతారామరాజు పేరుతో యువజన సంఘం స్థాపించుకొని తమ రోడ్డుకు పడిన గండ్లు, గుంటలు శ్రమ దానంతో పూడ్చివేశారు. ఆటల పోటీలు పెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వయోజన విద్యాధికారి శ్రీ ఎస్ రమణా రెడ్డి, డిపిఆర్‌ఒ శ్రీ ఎం. రామమూర్తి, ఎం ఆర్ ఒ శ్రీ బలరామరెడ్డి తదితరులు మాట్లాడారు.

ప్రతిగ్రామంలోనూ ఇటువంటి యువ జన సంఘాలు ఏర్పడాలి

### కావలికి కొత్త డిఎస్‌పి

కావలి డిఎస్‌పి శ్రీ ఉమాపతిని బదిలీచేసి, ఆయన స్థానంలో కడపనుంచి శ్రీ సత్యనారాయణను నియమించారు. సత్యనారాయణ యువకుడు విధి నిర్వ హణలో యన్యనోత్సాహం వుంటుందో లేదో చూడాలి.

### కావలి పూజారి మృతి

కావలి కలుగోళమ్మ దేవాలయం ప్రధాన అర్చకుడు శ్రీ ఆచంటి కనకా చారి (58) ఇటీవల చనిపోయారు. ఆయన 1945 నుంచి ఈ గుడికి పూజారి అటు భక్తులలో మంచిపేరు సంపాదించు కున్నారు.

ఆయన మృతికి అర్బన్ కాంగ్రెస్ కావలి అధ్యక్షుడు శ్రీ మడనూరు చంద్ర శేఖర దీక్షితులు సంతాపం తెలియజేస్తు న్నారు. ★


కొత్త సంవత్సరంలో
కొంగ్రొత్త యాజమాన్యంలో
సరికొత్త రూపురేఖలతో

బ్లాక్ డాగ్ బార్ ను

సింహపురీయుల సేవకు
సిద్ధంచేసి వున్నాం.

ఒళ్లు జిల్లుమనే ఏసి చల్లదనం
కళ్లు జిగేల్ మనే అలంకరణ
మనసును జిల్ చేసే మధుపానీయం
జిహ్వచాపల్యంతీర్చే మాంసాహారం

ఇంతెందుకు చెప్పడం-
ఒకసారి మీరే రండి,
మళ్లీ మళ్లీ మీరే వస్తారు!

ఉమర్ ఖయ్యామే
జీవించి వుంటే
ఇక్కడనుంచి
కదిలేవాడుకాదు!

bd black dog
A/C BAR & RESTAURANT

బ్లాక్ డాగ్ బార్ అండ్ రెస్టారెంట్ (ఏసి)

జొన్నలగడ్డవారివీధి, నెల్లూరు-524 001


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001